

# గిఫ్ట్ సిటీలో మొదటి క్రిప్టో ఫ్యూచర్స్ ఈటీఎఫ్

**న్యూఢిల్లీ:** గిఫ్ట్ సిటీలో మొదటి క్రిప్టో ఫ్యూచర్స్ ఈటీఎఫ్‌ను బీఎస్ఈ అధీనంలోని ఇండియా ఐఎన్ఎక్స్‌తో కలిసి లాంచ్ చేయనున్నట్లు టోరస్ క్లింగ్ బ్లాక్‌చెయిన్ ఐఎఫ్ఎస్‌సీ ప్రకటించింది. ఈ ఈటీఎఫ్‌ను 2022 చివరికల్లా లాంచ్ చేయాలనుకుంటున్నట్లు తెలిపింది. ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ (ఐఎఫ్ఎస్‌సీఏ) అనుమతులు రావాల్సి ఉందని పేర్కొంది. బిట్ కాయిన్, ఎథరం ఫ్యూచర్స్ ఈటీఎఫ్ తెచ్చేందుకు ఇండియా ఐఎన్ఎక్స్‌తో ఎంఓయూ కుదుర్చుకున్నట్లు టోరస్‌క్లింగ్ బ్లాక్‌చెయిన్ ఐఎఫ్ ఎస్‌సీ మీడియా స్టేట్‌మెంట్‌లో తెలిపింది. అమెరికాకు బయట మొదటి బిట్ కాయిన్, ఎథరం ఫ్యూచర్స్ ఈటీఎఫ్ తమదే అవుతుందని పేర్కొంది. మొదటి రెండేళ్లలో 1 బిలియన్ డాలర్ల అసెట్స్‌అండర్ మేనేజ్‌మెంట్ (ఏయూఎం) చేరుకోవాలని టార్గెట్‌గా పెట్టుకున్నట్లు టోరస్ క్లింగ్ బ్లాక్‌చెయిన్ వెల్లడించింది. ఐఎఫ్ఎస్‌సీఏ కింద శాండ్ బాక్స్ పద్ధతిలో ఈ ఈటీఎఫ్ ఫ్యూచర్స్‌ను అందుబాటులోకి తేనున్నట్లు వివరించింది.

# దేశంలో తొలిసారిగా ‘క్రిప్టో ఫ్యూచర్స్ ఈటీఎఫ్’

- ఇండియా ఐఎన్ఎక్స్‌తో టోరస్ క్లింగ్ బ్లాక్‌చైన్ ఐఎఫ్ఎస్‌సీ ఒప్పందం
- గిఫ్ట్ సిటీ నుంచి త్వరలో ఆవిష్కరణ

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన బ్లాక్‌చైన్ టెక్నాలజీ అంకుర సంస్థ టోరస్ క్లింగ్ ట్రేడింగ్ ఇండియా, రిలయన్స్ కేపిటల్ మాజీ సీఈఓ అయిన శ్యామ్ ఘోష్ ఏర్పాటు చేసిన కాస్మియా ఫైనాన్షియల్ హోల్డింగ్స్ (సీఎఫ్‌హెచ్) తో కలిసి దేశంలో తొలిసారిగా ‘క్రిప్టో ఫ్యూచర్స్ ఈటీఎఫ్’ ను ఆవిష్కరించనుంది. దీని కోసం టోరస్ క్లింగ్ బ్లాక్‌చైన్ ఐఎఫ్ఎస్‌సీ అనే సంయుక్త సంస్థను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ సంయుక్త సంస్థ ‘క్రిప్టో ఫ్యూచర్స్ ఈటీఎఫ్‌ను తీసుకురావడానికి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీకి చెందిన ఇండియా ఐఎన్ఎక్స్ (ఇండియా ఇంటర్నేషనల్ ఎక్స్ఛేంజ్) తో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ వేదికగా క్రిప్టో ఫ్యూచర్స్ ఈటీఎఫ్‌ను ఆవిష్కరించనున్నట్లు టోరస్ క్లింగ్ బ్లాక్‌చైన్ ఐఎఫ్ఎస్‌సీ గురువారం ఇక్కడ వెల్లడించింది. దీన్లో బిట్‌కాయిన్, ఎథేరియమ్ ఫ్యూచర్స్ ఈటీఎఫ్‌లు భాగంగా ఉంటాయి. అమెరికా వెలుపల ఇదే మొదటి క్రిప్టో ఫ్యూచర్స్ ఈటీఎఫ్ (బిట్‌కాయిన్, ఎథేరియమ్ ఫ్యూచర్స్) కావడం ప్రత్యేకత. దీంతో పాటు యూఎస్‌లో నమోదైన మెటావర్స్ లార్జ్ క్యాప్ డిస్కౌంట్ సర్టిఫికెట్లను సైతం అందిస్తుంది. ‘క్రిప్టో ఫ్యూచర్స్ ఈటీఎఫ్’ ను తమ ప్రపంచ వ్యాప్త మార్కెటింగ్ వ్యవస్థ, భాగస్వాముల ద్వారా పంపిణీ చేయనున్నట్లు టోరస్ క్లింగ్ బ్లాక్‌చైన్ ఐఎఫ్ఎస్‌సీ వెల్లడించింది. వచ్చే రెండేళ్లలో 100 కోట్ల డాలర్ల (దాదాపు రూ.7,500 కోట్లు) క్రిప్టో ఫ్యూచర్స్ ఈటీఎఫ్, డిస్కౌంట్ సర్టిఫికెట్స్ టర్నోవర్ (ఏయూఎం) సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు పేర్కొంది.

## మార్చిలోగా

గిఫ్ట్ సిటీలోని ఇండియా ఐఎన్ఎక్స్, క్రిప్టో ఫ్యూచర్స్ ఈటీఎఫ్ వంటి విభిన్నమైన ‘ఫైనాన్షియల్ ప్రోడక్ట్స్’ ను తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నట్లు, ఇందుకు అనుమతులు తీసుకోవడంతో పాటు ఐఎఫ్ఎస్‌సీఏ (ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ) కు దరఖాస్తు చేసినట్లు ఇండియా ఐఎన్ఎక్స్ ఎండీ - సీఈఓ వి.బాలసుబ్రమణియం తెలిపారు. ఈటీఎఫ్ వంటి నూతన తరం ఫైనా



న్షియల్ ప్రోడక్ట్స్ విభాగంలో అతిపెద్ద వ్యాపారావకాశం ఉన్నట్లు టోరస్ క్లింగ్ బ్లాక్‌చైన్ ఐఎఫ్ఎస్‌సీ సీఈఓ కృష్ణమోహన్ మీనవల్లి పేర్కొన్నారు. దీనికి అనుగుణంగా తాము క్రిప్టో ఫ్యూచర్స్ ఈటీఎఫ్‌ను ఆవిష్కరిస్తున్నట్లు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా దీన్ని అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు.

## రూ.240 లక్షల కోట్ల వ్యాపారం

ప్రపంచ వ్యాప్తంగా క్రిప్టోకరెన్సీ మార్కెట్లో డెరివేటివ్స్ ట్రేడింగ్ వాల్యూమ్ 3.2 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.240 లక్షల కోట్ల) కంటే అధికంగా ఉంది. మనదేశంలో ఈటీఎఫ్ ఆస్తులు ప్రస్తుతం రూ.2.9 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అన్ని దేశాల్లో వివిధ ఆర్థిక సేవల సంస్థల అజమాయిషీలో ఉన్న ఆస్తుల్లో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ప్రోడక్ట్స్ వాటా ఇటీవల కాలంలో 15 శాతానికి పెరిగింది. దీన్ని పరిగణనలోకి తీసుకుని ఇండియా ఐఎన్ఎక్స్ క్రిప్టో ఫ్యూచర్స్ ఈటీఎఫ్ వంటి కొత్త ఉత్పత్తులను ప్రోత్సహిస్తోంది.

## కోడి గుడ్లు

13న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్) (100కు రూపాయలలో)

| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 435 | గోదావరి | 452 |

## రిలయన్స్ రూ.5.95 లక్షల కోట్ల

గుజరాత్‌లో హరిత ఇంధన, ఇతర ప్రా

ఢిల్లీ: రాబోయే 10-15 ఏళ్లలో గుజరాత్‌లో హరిత ఇంధన, ఇత అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్(ఆర్ఐఎల్) రూ.5.9 డులు పెట్టనుంది. 100 గిగావాట్(జీడబ్ల్యూ) పునరుత్పాదక ఇం రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. సోలార్ పీవీ మా నాలుగు గిగా ఫ్యాక్టరీలపై రూ.60,000 కోట్లను ; ప్రస్తుత ప్రాజెక్టు కొత్త ప్రాజెక్టులపై మరో రూ.25,000 కోట్లను వెచ్చించనుంది. 3- వర్క్‌ను 5జీకి మార్చడానికి రూ.7500 కోట్లు, అయిదేళ్లలో రిల 3,000 కోట్లు ఖర్చు పెట్టనుంది. వైబ్రెంట్ గుజరాత్ సమిట్-2022 లక్షల కోట్ల పెట్టుబడుల నిమిత్తం గుజరాత్ ప్రభుత్వంతో అవగా